ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు

- కలెక్టర్ కోటేశ్వరరావు - ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు నోడల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ పి.కోటేశ్వరరావు నోడల్ అధికారులతో బందోబస్తు, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, మెటీరియల్ మేనేజ్‌మెంట్, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లు, రిసెప్షన్ సెంటర్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులను అనంతపురం జెఎన్‌టియుకు తరలించేందుకు తగిన భద్రతా సిబ్బందిని పంపాలని సూచించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి సంబంధించి కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ వద్ద సిసి కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా సమాచారం అందించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది నియమించిన డివిజన్ లలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వులో ఉన్న సిబ్బంది కూడా తప్పనిసరిగా వెళ్ళాలని కలెక్టర్ ఆదేశించారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ జాగ్రత్తగా జరగాలన్నారు. సెంటర్ లో ఒక టివి ఏర్పాటు చేసి బ్యాలెట్ పేపర్ ఎలా మడవాలి, కౌంటర్ ఫైల్ నుండి ఎలా చించాలి, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై నిరంతరం చూపించాలని, తద్వారా పోలింగ్ సిబ్బందికి ఈ ప్రక్రియల పై పూర్తి అవగాహన వస్తుందని సూచించారు. జంబో బ్యాలెట్ బాక్సులపై అనంతపురం ఆర్వో నుండి వచ్చిన సూచనల ప్రకారం స్టిక్కర్లు అంటించాలన్నారు.వెబ్ కాస్టింగ్‌పై పోలింగ్ స్టేషన్లలో శనివారం ట్రయల్ రన్ ఏర్పాటు చేయాలన్నారు. 26 లొకేషన్‌లలో వీడియోగ్రఫీ ఏర్పాటు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో, పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సిబ్బందికి టిఫిన్, భోజనాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోలింగ్ సిబ్బందికి తగిన సంఖ్యలో వాహనాలు ఏర్పాటు చేయాలని డిటిసి శ్రీధర్ ను ఆదేశించారు..ఎన్నికల నిర్వహణలో ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఒ నాగేశ్వర రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

హై రిస్క్ గర్భిణులు ఆస్పత్రిలోనే ప్రసవాలు

సచివాలయ పరిధిలోని హైరిస్క్ గర్భవతులు ఆసుపత్రిలోనే ప్రసవించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని చల్లా కాంపౌండ్ వీధి , ధర్మపేట వీధిలోని 121వ , 122వ వార్డు సచివాలయలను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని హై రిస్క్ గర్భవతులు ఆసుపత్రిలోనే ప్రసవించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలోని హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్‌మెంట్ రిజిస్టర్, తదితర రికార్డులను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

ప్రజల గోడు పట్టని అధికారులు

- తాగునీటి ఎద్దడిపై తాత్సారం వద్దు - సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర ప్రజల గోడు మున్సిపల్ అధికారులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, నగర కార్యదర్శులు టి.రాముడు, ఎం.రాజశేఖర్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలు నగరంలో గత మూడు రోజుల నుండి శివారు ప్రాంతంలో వారం రోజుల నుండి కాలనీలలో నీళ్లు రాకపోయినా నిమ్మకు నీరెత్తినట్లు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తూ ప్రకటనలకు పరిమితమయ్యారని విమర్శించారు. మార్చి వచ్చింది కాబట్టి వాడ వాడనా ఆటోలు పెట్టి మైకులు ద్వారా ప్రచారం చేస్తూ పన్నులు కట్టకపోతే పాలన సెక్షన్ కింద శిక్షలు ఉంటాయని, పెనాల్టీ కట్టాల్సి వస్తుందని, త్వరగా పన్నులు కట్టండని ప్రచారం చేస్తున్న అధికారులకు పన్నులు వసూళ్ల పట్ల ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం శ్రద్ధ పెడితే కర్నూలు నగరంలో తాగునీటి ఎద్దడిని నివారించవచ్చన్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో అధికారులు చొరవ చూపడం లేదన్నారు. ఒక పైప్ లైన్ రిపేరు చేయడానికి మూడు రోజులు పట్టిందంటే ఇంజనీరింగ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. మామూళ్ల వసూళ్లలో ఉన్న శ్రద్ధ పని పట్ల లేదని విమర్శించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఫిల్టర్ బెడ్ వరకు గత అనేక సందర్భాలంలో పైప్‌లైన్ డ్యామేజ్ అవుతుందని, ఇలాంటి సందర్భంలో ప్రత్యామ్నాయ ఆలోచన మున్సిపల్ అధికారులకు లేకపోవడం శోచనీయమన్నారు. అందుకోసం రాబోయే కాలంలో కర్నూలు నగరంలో నీటి ఎద్దడి సమస్య రాకుండా ఉండాలంటే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఫిల్టర్ బెడ్ వరకు ఆల్టర్‌నేట్ పైప్‌లైన్ నిర్మించాలన్నారు. ఒకచోట పైప్ లైన్ పగిలిన మరొక మార్గం ద్వారా ఫిల్టర్ బెడ్ వరకు నీరు అందించే అవకాశం ఉంటుందని, దానిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. అందుకు అవసరమైన నిధులను ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు అధికార ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ నగర కార్పొరేషన్ అభివృద్ధి కోసం ఏమాత్రం పనిచేయడం లేన్నారు. నిజంగా నగర కార్పొరేషన్ అభివృద్ధి పట్ల వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే ఎందుకు ఇప్పటి వరకు రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం చేపట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. రాబోయే కాలంలో నైనా నగరంలో నీటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికీ శివారు ప్రాంతాల్లో నిజాయితీగా పన్నులు కట్టే ప్రజలకు రెండు రోజులకు ఒకసారి నీరు అందడం లేదని ఆందోళన చెందుతున్నారని అన్నారు. మధ్యతరగతి ప్రజలు కాబట్టి ఎవరికి చెప్పుకోలేక సర్దుకుని పోతున్నారని అన్నారు. అందువల్ల నగరంలో అన్ని ప్రాంతాల్లో రోజువారిగా తాగునీటి సౌకర్యం ఉండేలా పైప్ లైన్ వేసి ఓవర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. నగర కార్పొరేషన్ అధికారులు ఈ రకంగా నిర్లక్ష్యం వహిస్తే రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు.

ఫీజులు మినహాయించి ఇంటర్ హాల్ టికెట్లు ఇవ్వాలి

- ఆర్ఐఒ గురువయ్య శెట్టి

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

ఈ నెల 15న ప్రారంభం కావలిసిన ఇంటర్మీడియట్ పరీక్షల నేపద్యంలో కాలేజీ యజమాన్యం , ప్రిన్సిపాల్ లు విద్యార్థుల ఫీజులను మినహాయిస్తూ హాల్ టిక్కెట్లు త్వరిత గతిన జారీ చేయాలని ఇంటర్ బోర్డ్ ప్రాంతీయ అధికారి గురువయ్య శెట్టి ఆదేశాలు జారీ చేశారు. కర్నూలులోని పలు ఇంటర్ కాలేజీ లు 15న జరిగే పరీక్షలకు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఫీజులను రాబట్టేందుకు హాల్ టికెట్స్ ఇవడం లేదని ఇంటర్ అధికారి గురువయ్య శెట్టిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్రయించారు. ఫీజులు కట్టలేకపోతే గవర్నమెంట్ కాలేజీలో చేరండని చైతన్య కాలేజీ ప్రిన్సిపాల్ అన్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఇందుకు స్పందింస్తూ కళాశాల యజమాన్యాలకు తక్షణమే హాల్ టికెట్స్ ఇవ్వాలని ఫోన్ ద్వారా ఆదశాల జారీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నియమాలను అనుసరించి ఇంటర్ కాలేజీలు నడవాలని లేని పక్షంలో 2023-24 వారి గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు.

వైసిపి అభ్యర్థులను ఓడించండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-కోడుమూరు

జరగబోయే ఉపాధ్యాయ, పట్టపుద్రల ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలని అధికార పార్టీ అహంకారం దెబ్బతీయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం కోడుమూరు పట్టణంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ పట్టభద్రుల సమావేశంలో కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార దాహంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అధికారంలో తానే ఉండాలని, దౌర్జన్యాలు చేస్తూ బెదిరింపులు చేస్తూ ఇతర పార్టీల వాళ్ళని పోటీగా నామినేషన్లు వేయకుండా, ఇబ్బందులకు గురి చేశాడని అన్నారు. గతంలో ఇదే జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా శాసనమండలి రద్దు పరచాలని పార్లమెంటుకు తెలిపారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి ఇవాళ శాసన సభ్యుల ఎన్నికల్లో తమరే ఉండాలని, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ,పంచాయతీ, ఎంపిటిసి ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలో ఉండాలని చివరికి ఉపాధ్యాయుల ,పట్టభద్రుడు ఎన్నికల్లో కూడా రూ.1000 నుండి రూ.5000 దాకా డబ్బులు పంపిణీ చేస్తూ తమ పార్టీ ఉండాలని, దురాశతో పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. పాధ్యాయుల ,పట్టభద్రుల ఎన్నికల్లో దొంగ ఓట్లను చేర్చి కొన్ని జిల్లాలలో ఒకే ఇంట్లో 12 ఓట్ల దాకా చేర్చారన్నారు. తిరుపతిలో ఒకామెకు 18 భర్తలను ఓటర్ లిస్టులో చేర్చారని ,ఇంతటి నీచమైన దౌర్భాగ్యం మరొకటి ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ,పట్టభద్రులు అధికార పార్టీల వాళ్ళు ఇచ్చే డబ్బులకు దాసోహం కాకుండా, వారి సమస్యల కోసం పోరాడే ఉపాధ్యాయుల అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వారి గెలుపు కోసం పట్టభద్రులు, ఉపాధ్యాయులు, వామపక్ష పార్టీలు, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీలతో పాటు ఎస్‌టియు, యుటిఎఫ్, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఇతర ప్రజాసంఘాల నాయకత్వం అంతా కృషిచేసి ఉపాధ్యాయ పట్టభద్రుల కోసం పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వామపక్షాలతో పొత్తు కుదురుతున టిడిపి ,కాంగ్రెస్ ,జనసేన పార్టీలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

38 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 38 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని నోడల్ అధికారి టి. నాగరాజునాయుడు తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగ సౌలభ్య కేంద్రంలోఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కువినియోగించుకున్నారు. నోడల్ అధికారి నాగరాజు నాయుడు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం -12 ద్వారా 68 మంది దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్ పొందారన్నారు. అందులో 38 మంది ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ వినియోగ సౌలభ్య కేంద్రం ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. మిగిలిన 30 మందికి పోస్టల్ ద్వారా బ్యాలెట్ పంపామన్నారు. వారు పోస్టల్ బ్యాలెట్ ను పోస్టల్ ద్వారా గాని నేరుగా గాని ఈనెల 15వ తారీఖునాటికి అనంతపురం ఆర్ఒ కార్యాలయానికి చేర్చాలని నోడల్ అధికారి తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉద్యోగ సంఘాల ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పటికీ పూర్తిస్థాయిలో హామీ ఇవ్వనందున ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు కర్నూలు ఆర్‌టిసి ఒకట, రెండవ డిపోల పరిధిలో ఉద్యోగ, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఏప్రిల్ ఐదు వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలన్న నిర్ణయం మేరకు రెండవ రోజు ఆర్‌టిసి ఉద్యోగులు, కండక్టర్లు, డ్రైవర్లు , మెకానిక్‌లు, సిబ్బంది అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎపి జెఎసి అమరావతి కర్నూలు జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు, ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ కమిటీ మెంబర్లు, ఇజాజ్ బాష ,రబ్బాని, క్రిష్టల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, ప్రభుత్వం ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమేనని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వన్ డిపో కార్యదర్శి ఆర్‌విఎం. రావు ,కర్నూలు టు డిపో కార్యదర్శి మహేశ్వరరావు, కర్నూల్ 1 డిపో అధ్యక్షులు చంద్ర, డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కలెక్టరేట ఎదుట యుటిఎఫ్ నాయకుల నిరసన

ఉపాధ్యాయుల పట్ల నిరంకుశ వైఖరి తగదు

కె. సురేష్ కుమార్ రాష్ట్ర సహాధ్యక్షుడు -కలెక్టరేట ఎదుట యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయ పట్ల రాష్ట్ర ప్రభుత్వం వైఖరి తగలదని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.జయరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ముఖఆదారిత హాజరు పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులకు బోధన పనులు కాకుండా బోధ నేతర పనులను అప్పగించడం సరైంది కాదన్నారు. పాఠశాలల్లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తనిఖీల పేరుతో ఉపాధ్యాయులపై వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులను సస్పెన్షన్ల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాఠశాల విద్యా రంగంలో సంస్కరణ తీసుకొచ్చి విద్యా వ్యవస్థనే నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై వేధింపులకు గురి చేసే చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి హేమంత్ కుమార్ జిల్లా గౌరవాధ్యక్షుడు మద్దిలేటి జిల్లా కార్యదర్శులు లు నవీన్ పాటీ, ఇబ్రహీం యెహోషువ, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం తరలించడం తగదు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: కర్నూలు సి క్యాంప్ లో గల అంగన్వాడి అర్బన్ ప్రాజెక్టు కార్యాలయాన్ని పెద్దపాడులో ఉన్న కర్నూలు రూరల్ ప్రాజెక్టుకు తరలిం చడం అధికారులకు తగదని సిఐటియు నాయకులు తెలిపారు. 300 మంది అంగన్వాడీలకు ఆయాలకు సూపర్వైజర్లకు ఉపయోగపడుతున్న సి క్యాంప్ కర్నూల్ అంగన్వాడి ప్రాజెక్టులను కేవలం ఐదు మంది సిబ్బంది ఉన్న రైతు బజార్ సమీపంలో గల ఐసిడిఎస్ రీజినల్ డైరెక్ట్ ఆఫీసు సిబ్బంది కోసం మార్పు చేస్తుండటం భావ్యం కాదన్నారు. ఈ మార్పును తక్షణమే నిలిపి వేయాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు పి నిర్మల, సిఐటియు జిల్లా నాయ కులు ఎం.గోపాల్ లు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంగ న్వాడీలకు అనేక విధాలుగా అందరికీ అందుబాటులో ఉంటూ ఎంతో ఉపయోగ కరంగా ఇబ్బంది లేకుండా ఉంటున్న ఈ ప్రాజెక్టు అంగన్వాడీలను పెద్దపాడు ప్రాజెక్టు తరలించాలనుకోసం అంగన్వాడీలను ఇబ్బందులకు గురి చేయడ మేనని వారు తెలిపారు. ఈ మార్పును వెంటనే నిలిపివేయాలని, లేని యెడల కర్నూలు అర్బన్ కర్నూల్ రూరల్ ప్రాజెక్టుల అంగన్వాడీలు ఆయాలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటెయ్యండి : సిఐటియు

నాగరాజుకు ఓటువేయాలని ప్రచారంచేస్తున్న రాజశేఖర్ బృందం

పజాశక్తి -కర్నూలు కార్పొరేషన్

ఈనెల13న జరుగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి పోతుల నాగరాజు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ , ఎండి.అంజిబాబు కోరారు. పిడిఎఫ్ అభ్యర్థులు 2007 నుండి ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారని తెలిపారు. నీతివంతమైన రాజకీయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. వ్యక్తిగతసంపాదన కోసం కాకుండా ఉద్యోగులు ,ఉపాధ్యాయులు , కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ వేదికగా పనిచేస్తున్నారని తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అందరం కలిసికట్టుగా నడుం బిగించాలని ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకుందామని కోరారు.

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ప్రకాష్ నగర్, రోజా, ఎస్ ఆర్ పేట,కొత్తపేట , ఇసిఎం కాంపౌండ్‌లలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నగర నాయకులు మా భాష మోటార్ వర్కర్ సీనియర్ నాయకులు రియాజ్ బాష, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ నగర నాయకులు లక్ష్మణ్, రవి, అవాజ్ నగర నాయకులు అనిఫ్, చోటు బై, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీలలో ప్రచారం నిర్వహించిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో ప్రచారం చేశారు. పట్టభద్రులైన ఓటర్సు ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచిన పోతుల నాగరాజుకు కచ్చితంగా ఓటు వేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

వెల్దుర్తి : మండలంలోని సూదేపల్లి, గుంటుపల్లి, బోగోలు, గోవర్ధనగిరి గ్రామాలలో పిడిఎఫ్, 198 సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న (సీరియల్ నంబర్ 27) పోతుల నాగరాజుకు పేరు ఎదురుగా 1 అంకె రాసి పెద్దల సభకు పంపాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ పట్టభద్రులను కోరారు.

ప్రచారం చేస్తున్న వై.నగేష్ తదితరులు

జర్నలిస్టుల ఐక్యత సమాజానికి అవసరం

అందరూ మెచ్చేది నిబద్ధతో కూడిన జర్నలిజం

ఎపిడబ్ల్యుజెఎఫ్ -2023 డైరీ ఆవిష్కరణలో అతిథులు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

సమాజాభివృద్ధి కోసం జర్నలిస్టు ఐక్యత ఎంతో అవసరమని, నిబద్ధతతో కూడిన జర్నలిజాన్ని ప్రతి ఒక్కరూ మెచ్చుకుంటారని నాల్గవ పట్టణ సిఐ శంకరయ్య,కల్లూరు మండల విద్యాధికారి ఎం. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో 2023 నూతన డైరీ ఆవిష్కరణ చేశారు. ఫెడరేషన్ కల్లూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు పిజి.వెంకటేశ్వర్లు, పరమేష్ ఆధ్వర్యంలో నగర సహాయ కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నాల్గవ పట్టణ సిఐ.శంకరయ్య, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాసులు, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తలారి మద్దులేటి, రాష్ట్ర నాయకులు పానుగంటి చంద్రయ్య, జిల్లా నాయ కులు చిన్న రామాంజనేయులు, చంద్రమోహన్, పాణ్యం నియోజకవర్గం కార్య దర్శి నీలం సత్యనారాయణ, నగర అధ్యక్షులు శివ, కార్యదర్శి నాగేంద్ర, హాజ రయ్యారు. సిఐ శంకరయ్య మాట్లాడుతూ సమాజంలో పోలీస్ వ్యవస్థకు సహకరించి నేరాలు కట్టడిలో జర్నలిస్టుల కషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పట్ల అండగా నిలుస్తామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలో జర్నలిస్టులకు ఎటువంటి సమస్య ఉన్నా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంఇఒ శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లల విద్య కోసం మా వంతు కషి చేస్తామని అన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల మన్నన పొందుతున్న పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల పిల్లల చదువులకు ప్రైవేట్ స్కూల్లో ఫీజు రాయితీ 50 నుండి 60 శాతం ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యంతో మాట్లాడి తగ్గిస్తా_మన్నారు. రాష్ట్ర కార్యదర్శి తలారి మద్దులేటి మాట్లా డుతూ ప్రస్తుత ప్రభుత్వం మీడియా సమస్యల పరిష్కారంలో భాగంగా ఎపిడబ్ల్యుజె ఎఫ్‌ను గుర్తించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో 142 జిఒ పక్కనపెట్టి ప్రతి సంస్థకు అక్రిడిటేషన్ ఇచ్చే దిశగా ప్రభుత్వం ప్రణాళిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. పానుగంటి చంద్రయ్య మాట్లాడుతూ కల్లూరు మండలం కమిటీ ఎపిడబ్ల్యుజెఎఫ్ పోరాటాలలో ఐక్యతతో భాగస్వామ్యం కావడం అభినందనీయం అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ 2023 నూతన డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. పాణ్యం ఉపాధ్యక్షులు వి.విజయ్ కుమార్, నాగేంద్ర, నగర నాయకులు శ్రీరాములు, మండల కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు శ్యామ్, ఎన్‌జి.ప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, మధు, మాలిక్, ఆనంద్ రెడ్డి, జేమ్స్, మధు, మధు కుమార్, మోహన్ బాబు,రఫీ, వై వి రెడ్డి, శేఖర్, సుంకన్న, బి.వెంకటేశ్వర్లు, జనార్దన్, మహిళా నాయకురాలు సుజాత పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ -2023 డైరీ ఆవిష్కరిస్తున్న అతిథులు

వాక్ ఉమెన్ ర్యాలీలో కలెక్టర్ సతీమణి స్వర్ణలత, తదితరులు

మహిళల ఐక్యత దేశాభివృద్ధికి నాంది

వాక్ ఉమెన్ ర్యాలీలో కలెక్టర్ సతీమణి స్వర్ణలత

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాయామం వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ సతీమణి స్వర్ణలత అభిప్రాయపడ్డారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కుడలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'వాక్ ఊమెన్' ర్యాలీని కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు కలెక్టర్ సతీమణి స్వర్ణలత, జిల్లా క్రీడా శాఖ సిఇఒ రమణ, స్పెషల్ పోలీస్ డిఎస్‌పి మహబూబ్ బాషా, మెప్మా పిడి నాగ శివలీల, సెట్కూర్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. సిఇఒ రమణ మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా శాఖ ఆదేశాల మేరకు పది రోజుల పాటు మహిళలకు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన ర్యాలీ రాజ్ విహార్ కూడలికి చేరుకుంది. అక్కడ మహిళలు ఐక్యత చాటుతూ మానవ హారాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఒ ప్రధాన ప్రధాన శిక్షకులు నటరాజ రావు, పిడి భారతి , పలువురు మహిళా నాయకులు , కళాశాలల విద్యార్థులు మానవహారం నిర్వహించారు.

మేకలనుదొంగిలించాడనే నెపంతో ఇద్దరిపై దాడి



ప్రజాశక్తి-సి బెళగల్ : మేకలు దొంగిలించారన్న నెపంతో మారందొడ్డికి చెందిన బోయ సురేష్ పైన, గొల్ల సోమప్ప పైనా పొరుగు గ్రామం సోము నాయుడు, గజేంద్ర,విక్రమ్, రామాంజిని,బాలు మరి కొందరు కలిసి దాడి చేసినట్లు బాధితులు వాపోయారు. మేము దొంగతనం చేయలేదని, మాకు తెలియదని చెప్పినా వినకుండా సలీమ్ శంకర్ తోటలోకి తీసుకెళ్లి చెట్టుకి కట్టేసి కొట్టారని విలపించారు. ఎట్టకేలకు పోలీసుల దష్టికి రావడంతో విచారిస్తున్నట్లు ఎస్‌పి పీరయ్య పేర్కొన్నారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-సి బెళగల్

గురుకుల పాఠశాలలో 2023-2024 ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం జరుగుతోందని సి.బెళగల్ గురుకుల ప్రిన్సిపల్ బలరాం శుక్రవారం మీడియాలో పేర్కొన్నారు. నాలుగవ, ఆరవ ,పదవ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు ప్రభుత్వం దృష్టి సారించిందని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని అన్నారు.

గుళికల బాక్సులను ప్రధానోపాధ్యాయులకు అందజేస్తున్న కమిషనర్

నులిపురుగు నివారణకు 'అల్బెండజోల్'

- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పిల్లల కడుపులో నులిపరుగుల నివారణకు అల్బెండజోల్ గుళికలు తప్పనిసరిగా వేయించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, డాక్టర్ షేకూన్ భాను తెలిపారు. శుక్రవారం నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా పట్టణంలోని హవనపేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఎఎన్‌ఎంలు, అంగన్వాడీ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలు తప్పనిసరిగా అల్మెండజోల్ ఐపి 400 ఎంజి టాబ్లెట్స్ వేసుకోవాలని సూచించారు. ఈ టాబ్లెట్స్ వేసుకోవడం ద్వారా పిల్లల కడుపులో నులిపురుగుల నివారణకు దోహదపడుతుందన్నారు. పురుగులు ఉత్పత్తి అయితే జీర్ణ ప్రక్రియపై ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రధానోపాధ్యాయులు హలీం సిద్ధిక్, నాగేష్, ఆస్పత్రి ఉద్యోగులు ఉన్నారు. **దేవనకొండ** ఎంపిడిఒ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నులి పురుగుల గుళికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి రేష్మ, సిహెచ్ఒ భాగ్యలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 14 నుంచి 18 వరకు నులిపురుగుల గుళికలను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. బాలబాలికల కడుపులో ఉండే నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ గుళికలు పని చేస్తాయన్నారు. హెల్త్ సూపర్‌వైజర్లు ఉమా, శ్రీధర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవనకొండలో

ప్రభుత్వ విధానాలపై నిరసన

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులపై అనుసరిస్తున్న నిరంకుశ విధానాలపై ఎపి జెఎసి అమరావతి పిలుపు మేరకు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ కార్యదర్శులు, సర్వేయర్లు విధులు నిర్వర్తిస్తూనే నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులను చిన్న చూపు చూస్తోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని అడిగితే 'అప్పుడు చేస్తాం.. ఇప్పుడు చేస్తామ'ని చెప్పడం తప్ప పరిష్కరించడం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇలానే చేస్తే రాబోయే కాలంలో మరింత పట్టుదలతో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామన్నారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపడుతున్న సిబ్బంది

నందవరం : ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో పూర్తిస్థాయిలో హామీ ఇవ్వనందున ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, విధులకు హాజరై నిరసన తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమేనని తెలిపారు. పెండింగ్ బకాయిలు, ఉద్యోగుల న్యాయ బద్ధమైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ తహశీల్దార్ రఘువీరా, విఆర్ఒలు, విఆర్ఎలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నందవరంలో నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

వైసిపి అభ్యర్థులకు బుద్ధి చెప్పాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ - ఎమ్మెల్సీ ఆత్మీయుల సమావేశం

ప్రజాశక్తి-ఆలూరు

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు బుద్ధి చెప్పేందుకు అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ కోరారు. శుక్రవారం జూనియర్ కళాశాల ఆడిటోరియంలో ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న అధ్యక్షతన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆత్మీయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి అభ్యర్థులను గెలిపించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు రంగంలోకి దిగి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మేధావులు, ఉపాధ్యాయులు, పట్టబద్రులు ఆలోచించి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. పట్టభద్రుల స్థానం నుంచి బరిలో ఉన్న టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించి అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ విషయంపై టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే స్వామి దాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఎం జిల్లా నాయకులు పి.హనుమంతు, టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఖాసీం, ఎస్‌టియు నాయకులు నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి, నరసప్ప, నాగరాజు, కొమ్ము రామాంజి, చంద్ర శేఖర్, ప్రహ్లాద రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆత్మీయుల సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - చిప్పగిరి

ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో కావాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేస్తున్నట్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మండల అధికారి సుధాకర్ రాజు, ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో బారికేడ్లు, తదితర ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఇరు పార్టీల ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. వచ్చే ఎన్నికల సిబ్బందికి తగు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, విఆర్ఒలు తిమ్మప్ప, చంద్రనాయక్, పోలీస్ చంద్ర పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

వార్డు సమస్యలపై అధ్యయనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని 21వ వార్డు ప్రజా సమస్యలను టిడిపి మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్, వార్డు కౌన్సిలర్ విజిఎ.దయాసాగర్ అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం 21వ వార్డులో పర్యటించారు. సమస్యలను గుర్తించి సచివాలయం సిబ్బందికి తెలియజేశారు.

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దయాసాగర్

జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న
- ప్రజాసంఘాల ప్రచారం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మేధావులుండే పెద్దల సభను నాడు రద్దు చేయాలని, దాని వల్ల ఉపయోగం లేదని చెప్పి తీర్మానం చేసి పంపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని కంబదహాల్, బసలదొడ్డి, పెద్దకడబూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈ.నాగిరెడ్డి, బి.దాసు, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.పరమేష్, వ్యకాస మండల నాయకులు వెంకటేష్ మాట్లాడారు. రాజకీయ నిరుద్యోగుల అవకాశాల కోసమే అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని విమర్శించారు. ఇలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం పోటీ చేసే వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. వైసిపి ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలిచేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా గెలిచేది ప్రజాస్వామ్యమేనని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. **ఎమ్మిగనూరులో** ప్రచారం నిర్వహించారు. సిఐటియు నాయకులు రాముడు, అంబేద్కర్, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ మాట్లాడారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలోని ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు ఓటరు స్లిప్పులు ఇంతవరకు ఇవ్వలేదని, తక్షణమే సచివాలయ సిబ్బంది స్లిప్పులు అందజేయాలని తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు రవి పాల్గొన్నారు. అలాగే పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని న్యాయవాదులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ కార్యాలయం దగ్గర న్యాయవాదులను వృత్తిసంఘాల జిల్లా నాయకులు పి.గోవిందు, సిఐటియు నాయకులు బి.రాముడు కలిశారు. కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది లక్ష్మీ నారాయణ రెడ్డి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని వాగ్దానం చేశారు. న్యాయవాదులు ఛార్లెస్, ఓ.నారాయణ, తిమ్మప్ప, రషీద్ బాష పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని కరివేముల, జిల్లేడుబుడకల, కప్పట్రాళ్ల, మాచాపురం, పి.కోటకొండ, గుండ్లకొండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు వీర శేఖర్, నరసరావులు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను కలిసి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డికి, పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్, అశోక్, సూరి, నెట్టేకల్, రవి, శ్రీనివాసులు, వీరన్న, బజారి, పరమేష్, పాండు, కెపి.రాముడు, వీరేంద్ర పాల్గొన్నారు.

పెద్దకడబూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దేవనకొండలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో మద్దతు తెలుపుతున్న న్యాయవాదులు

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మాట్లాడుతున్న నాయకులు

ప్రచారంలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకోవాలి

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కుతున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదోని పట్టణంలోని 5వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పట్టణంలో వైసిపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సచివాలయ వాలంటీర్లను వాడుకుంటున్నారని టిడిపి నాయకులు శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ప్రచారంలో పాల్గొన్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, న్యాయవాదులు వైఆర్.మల్లికార్జున, వీరన్న నాయుడు మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా వాలంటీర్లు కూడా ప్రచారంలో పాల్గొనడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను వైసిపి నాయకులు తుంగలో తొక్కారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. న్యాయవాదులు నాగేంద్రయ్య, నాయకులు బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

చెక్ బౌన్స్ కేసులో 4 నెలల జైలు శిక్ష

ప్రజాశక్తి - ఆదోని

చెక్ బౌన్స్ కేసులో ఆదోని పట్టణానికి చెందిన జిఇ.సువర్ణకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి 4 నెలల పాటు జైలు శిక్ష ఖరారు చేసినట్లు శుక్రవారం న్యాయవాది తెలిపారు. వివరాలిలా ఉన్నాయి... పట్టణానికి చెందిన లింగప్ప అనే వ్యక్తి నుంచి జిఇ.సువర్ణ 2015లో రూ.4 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అప్పు చెల్లింపునకు చెక్ ఇవ్వగా క్లియరెన్స్ కోసం బ్యాంకులో వేయగా బౌన్స్ అయింది. న్యాయం చేయాలని కోర్టులో కేసు వేయగా విచారించిన జడ్జి జిఇ.సువర్ణకు జైలు శిక్ష ఖరారు చేశారు.

శివమొగ్గలో రాఘవేంద్రస్వామి మృత్తికా బృందావనం

పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి మృత్తికా బృందావనాన్ని ప్రతిష్టాపన చేశారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ పట్టణంలో రాఘవేంద్ర స్వామి మఠం బ్రాంచిలో మృత్తికా బృందావనం ప్రతిష్టాపన పండితుల వేద మంత్రాలతో, మంగళ వాయిధ్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ద్వారా ముద్రాదరణ పొందారు.

తుంగభద్ర నీటి మడుగులో నలుగురు మహిళలు మునక

- ఒకరు మృతి

ప్రజాశక్తి - కౌతాళం

తుంగభద్ర నది నీటి మడుగులో నలుగురు మహిళలు ప్రమాదవశాత్తు మునిగిపోగా ఒక మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని బెళగావి జిల్లా ఉక్కేరి తాలూకా హంచినాలు గ్రామం నుంచి సుమారు 150 మంది భక్తులు శ్రీశైలానికి పాదయాత్రగా బయల్దేరారు. కౌతాళం మండలంలోని కుంభాలనూర్ గ్రామ వద్ద కర్ణాటకలోని చికల్ పరి నుంచి తుంగభద్ర నది దాటుతుండగా నలుగురు మహిళలు దారి తప్పి నదిలో నీటి మడుగు వైపు వచ్చారు. మహిళలు నీటి మడుగులో మునుగు తుండగా గమనించిన అక్కడున్న యువకులు రక్షించారు. ముగ్గురు మహిళలు ప్రాణాలతో బయటపడగా మహాదేవి (38) అనే మహిళ మృతి చెందారు. ఈ సంఘటనపై మిగిలిన భక్తులు సొంత గ్రామానికి సమాచారం అందించారు.

'దళితుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి'

ప్రజాశక్తి - మంత్రాలయం

దళితుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని జైభీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న మాదిగ కోరారు. శుక్రవారం స్థానిక ప్రయివేట్ అతిథి గృహంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ సంగటి యోహాను మాదిగ, దేవరపాటి అనిల్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలోని దళిత, గిరిజన వాడల్లో సమస్యలు కుప్పలుతెప్పలుగా పేరుకుపోతే అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో దళితవాడలో సమస్యల పరిష్కారం 'హలో దళితవాడ' కార్యక్రమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బడుగు, బలహీన వర్గాల కోసం ప్రశ్నించే వారిలాగా, ఉద్యమం చేసేలాగా ఉన్న నాయకులకు పట్టం కట్టాలని తెలిపారు. రద్దు చేసిన దళిత సంక్షేమ పథకాలను పునఃప్రారంభించాలని కోరారు. కాటికాపరులకు పింఛన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారీ ఎత్తున ఉద్యమాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ నాయకులు కందనాతి మారెప్ప, మండల నాయకులు నరసింహులు, సుందర్ రాజు, నరసింహులు, అజయ్, సదా పాల్గొన్నారు.

ఆదోని యువతకు ఉపాధి అవకాశాలు

- 5 స్టార్ హోటల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
- 750 మంది స్థానికులకు ఉపాధి
- స్థిర ప్రజ్ఞ హాస్పిటాలిటీ ఎమ్‌డి పవన్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలో రూ.100 కోట్ల పెట్టుబడితో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వంతో ఎంఒయు చేసుకున్నామని స్థిర ప్రజ్ఞ హాస్పిటాలిటీ మేనేజింగ్ డైరెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బైపాస్ రోడ్డులోని విమల గార్డెన్‌లో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల వైజాగ్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులో ఆదోనిలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. తాను ఆదోని వాసినేనని, లండన్‌లో స్థిరపడి జన్మనిచ్చిన పట్టణానికి బాధ్యత గల పౌరుడిగా సహాయంతో పాటు కొందరికి ఉపాధి కల్పించాలని ముందుకొచ్చామని చెప్పారు. తన తల్లి పేరు మీద విమల రీజెన్సీ 5 స్టార్ హోటల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో కన్వెన్షన్ సెంటర్, ఇండోర్ స్పోర్ట్స్, హెల్త్ క్లబ్, జిమ్, స్విమ్మింగ్ పూల్, షాపింగ్ మాల్స్ వంటి వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వారి దగ్గరనే క్లాత్ కొనుగోలు చేసి ఫ్యాషన్ డిజైనింగ్ మార్కెటింగ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రైతులతో సేంద్రీయ కూరగాయలు, చిరుధాన్యాలు పండించేందుకు ఒప్పందం చేసుకుంటామని చెప్పారు. హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌కు కూడా అనుమతులు కోరామన్నారు. స్థానికంగా నైపుణ్యత కలిగిన 750 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదోని అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పరిశ్రమల స్థాపనకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చారన్నారు. 5 స్టార్ హోటల్, నాణ్యమైన బట్టలు, ఆరోగ్యకరమైన ప్రయోజనాలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... పరిశ్రమ స్థాపనకు ముందుకు రావడం అభినందనీయమని, అన్ని విధాలుగా సహకరిస్తామని హామీఇచ్చారు. విమలారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, వెల్లాల మధుసూదన్ శర్మ, వినోద్ రెడ్డి, పెరిగేలా నారాయణ ఉన్నారు.

ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్

మోడల్ పేపర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో

'పది' విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్ష మోడల్ ప్రశ్నాపత్రాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులతోపాటు పాఠశాల ఇన్‌ఛార్జీ వరలక్ష్మి, పాఠశాల సిబ్బంది విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మండల అధ్యక్షులు ఖాజా మాట్లాడారు. విద్యార్థులకు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం వల్ల పరీక్షల పట్ల భయాన్ని, ఉద్వేగాన్ని పోగొట్టవచ్చని తెలిపారు. ఇలాంటి పరీక్షల ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలు రాయడం విద్యార్థులకు సులువు అవుతుందని చెప్పారు. పాఠశాల సిబ్బంది స్రవంతి, ఉమా, రాధారాణి, హసీనా, ఎస్ఎఫ్ఐ నాయకులు నంది, సలీం, మురళీ, మోహన్, మంజునాథ్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని బీసీ హాస్టల్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. శుక్రవారం బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, జిల్లా గౌరవాధ్యక్షులు పి.సాయి బాబు, డివిజన్ గౌరవ సలహాదారులు ఢణాపురం శేషన్న, పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్షావలీ మాట్లాడారు. సంఘ సంస్కర్త, విద్యావేత్త, కవయిత్రి, మహారాష్ట్రలో భర్త జ్యోతిరావు పూలేతో కలిసి మహిళా హక్కుల సాధన కోసం కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో నడిచి హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు. బీసీ హాస్టల్ వార్డెన్ మాదన్న, బి.రాముడు, బి.రామకృష్ణ, బి.నాగార్జున పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు పల్లెపాడు విద్యార్థి

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మండలంలోని పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బెళగల్ రాజేశ్వరి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాజేశ్వరి రాష్ట్రస్థాయి కబడ్డీ (అండర్ -14) పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి విజయం సాధించారు. ఈ జట్టుకు రాజేశ్వరి కెప్టెన్‌గా వ్యవహరిస్తూ జట్టును విజయపథంలో నడిపించారు. క్వార్టర్ ఫైనల్‌లో గుంటూరు, సెమీ ఫైనల్‌లో విజయనగరం, ఫైనల్‌లో ప్రకాశం జిల్లా జట్లను చిత్తుగా ఓడించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు మాట్లాడుతూ... మారుమూల పల్లె నుంచి జాతీయ స్థాయికి తమ విద్యార్థిని ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీని వెనుక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గంగాధర్ విశేష కృషిని కొనియాడారు. విద్యార్థిని తల్లిదండ్రులు శాంతమ్మ, హనుమంతు, ఉపాధ్యాయులు ఈరన్న, శిరోమణి, యశోద, విజయ్ కుమార్, సురేంద్ర, భాస్కర్, సోము, చిన్న హనుమంతు, చంద్రశేఖర్, మహేష్, శేఖర్, కృష్ణవేణి, మీనాక్షి, లావణ్య, శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థి రాజేశ్వరిని, తల్లిదండ్రులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

విద్యార్థి రాజేశ్వరి

IN THE COURT OF IIND ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI.
I.A.NO.91/2020 IN A.S.NO. /2020

Between:-
Smt. K.J. Thippamma and others. ...petitioners
.Vs.
K.J. Gadilingappa and others. ...respondents.
TO:
R-9.P. Shashavali S/O. P.Gadeppa, Hindu, aged about 60 years, cultivator, resident of Gulyam village, Halaharvi Mandal, Kurnool District.
(Respondents No.6 to 9 are added as Respondent No. as per orders in IANo. 290/2010 in O.S. No.80/2008 dated: 09-02-2011.)
R-11.Pujari Renuka @ Shilpa
D/O. Late. Pujari Pompapathi, Hindu, aged about 28 years, cultivator, resident of Gulyam village, Halaharvi Mandal, Kurnool District.
(Respondents No.10 & 11 are legal heirs of Respondent No.6 are added as per orders in IA No. 196/2011 in OS No.80/2008 dated: 12-09-2011.)
R-13.K. Bheerappa S/O. Late. Kogilathota Eranna, Hindu, aged about 38years, cultivator, resident of Gulyam village, Halaharvi Mandal, KurnoolDistrict.
(Respondents No.12 to 19 are legal heirs of Respondent No.4 are added asper orders in IA No. 398/2018 in OS No.80/2008 dated:26-12-2018.)
R-16.K. Gadilinga S/O. Late. Kogilathota Eranna, Hindu, aged about 33 years, cultivator, resident of Gulyam village, Halaharvi Mandal, Kurnool District.
R-17.K. Karlingappa S/O. Late. Kogilathota Eranna, Hindu, aged about 25 years, cultivator, resident of Gulyam village, Halaharvi Mandal, Kurnool District.
R-18.K. Pakkirappa S/O. Late. Kogilathota Eranna, Hindu, aged about 22years, cultivator, resident of Gulyam village, Halaharvi Mandal, KurnoolDistrict.

Whereas the above named the petitioners filed an application Under Order 41 Rule 3 (A) and section 151 C.P.C for condone the delay in filing Appeal. You are hereby requested to appear before this Honorable court on 28-03-2023 at 10-30 AM either in person or your Advocate and file your counter if any, falling which the matter will be decided in your absence and you will be set ex-party.

SHRI.Y.R.MALLIKARJUNA
ADVOCATE FOR PETITIONERS
ADONI-518301, Kurnool District.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత

- ప్రిన్సిపల్ డి. శ్రీనివాసులు

ప్రజాశక్తి - శిరివెళ్ల

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు ఉందనిగంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ఈనెల 15వ తేదీన నిర్వహించే 1 ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రశ్న పత్రాలు కళాశాలకు శుక్రవారం చేరాయని ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు169, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 159 ఎర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ కళాశాల పరీక్ష సెంటర్లో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయంలో సెల్ ఫోన్లు పరీక్షకు సంబంధంలేని పేపర్లు క్షుణ్ణంగా పరిశీలించినందుకు తగిన నిఘా కెమెరాలతో పాటు పరీక్ష విభాగ సిబ్బంది జి. మురళీమోహన్ గౌడ్(డిపార్ట్మెంటల్ ఆఫీసర్) గారిని ఇంటర్ బోర్డు వారు నియమించడం జరిగిందన్నారు. ఉక్కపోతను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ సౌకర్యం ఉండేలా తగిన ఏర్పాట్లు చేసామన్నారు. గంగుల తిమ్మారెడ్డి మెమొరీ కళాశాలలో పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో నేర్చుకున్న సమాధానాలను ఆన్సర్ షీట్లో రాసే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పసిడి మాలోల నరసింహ స్వామికి పీఠాధిపతి పూజలు

ఆళ్లగడ్డ : హోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి అహోబిలంలో శుక్రవారం పసిడి మాలోల నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంచారం నిమిత్తం తిరుపతి అహోబిల మఠానికి తరలి వెళ్లారు. గత నెల 25వ తేదీ నుండి ఈనెల 8వ తేదీ వరకు జరిగిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పీఠాధిపతి స్వామి పాల్గొన్నారు. అనంతరం సంచారం నిమిత్తం తిరుపతి అహోబిల మఠంకు తరలి వెళ్లారు. మఠం ప్రతినిధి సంపత్, మేనేజర్ శ్రీనివాసన్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం పీఠాధిపతి స్వామికి వీడ్కోలు పలికారు.

వాహనాల తనిఖీ ముమ్మరం

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల కేంద్రంలోని 40వ జాతీయ రహదారిపై శుక్రవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసి, పోలింగ్‌కు 48 గంటల సమయం ఉండటంతో వాహనాల్లో ఎన్నికల నియమావళికి విరుద్ధంగా నగదు,ఇతర వస్తువులు తరలిస్తే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై శరత్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నర్సిరెడ్డి హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అపరిచితులను ఎవరిని వాహనాల ద్వారా తీసుకు వెళ్లవద్దని ఆయన అన్నారు. అదేవిధంగా నిషేధిత పదార్థాలను కూడా వాహనాల ద్వారా రవాణా చేయకూడదని అలా చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన అన్నారు. కారులో ప్రయాణించే వారు సైతం మాస్కు తప్పని సరిగా ధరించాలి అని లేనియెడల ఫైన్ తప్పదని ఆయన అన్నారు. అంతేకాక పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు హెచ్చరించి పంపించారు. సరైన పత్రాలు లేని వారికి ఫోటో ద్వారా ఫైన్ విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అధికారి,చెన్నయ్య, పోలిస్ కానిస్టేబుల్ రామ సుబ్బయ్య, పోలీసులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఈనెల 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం చాగలమర్రి టోల్ ప్లాజా సమీపంలో పోలీసు బందోబస్తు నడుమ ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాస రెడ్డి

వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి శ్రీనివాసులరెడ్డి

వాహనాల తనిఖీ చేపట్టారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపటారు. నగదు,మద్యం తరలిపోకుండా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ఓటర్లు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట విఆర్వోలు, పోలీసులు పాల్గొన్నారు.

సావిత్రి జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

శ్రీశైలం : స్థానిక జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల బీసీ స్కూల్ నందు ఆధ్వర్యంలో సావిత్రి జ్యోతిరావు పూలే సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు. అనంతరం బిసి స్కూల్ ప్రిన్సిపాల్ జోహార్, జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడారు. సావిత్రిబాయి పులే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి స్కూల్ టీచర్లు, విద్యార్థులు, మండల అధ్యక్షుడు వై శీను, టీ మల్లికార్జున, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఎస్కే బాబు, సమద్ పాల్గొన్నారు. **పాములపాడు :** మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రజాసంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. బహుజన సమజ్ పార్టీ నంది కొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ స్వాములు, మాల మహానాడు నాయకులు అబ్రహం, సేవా భారతి (వైఆర్‌డిఎస్) అధ్యక్షులు ఎస్. షర్ఫద్దీన్ అలి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బతుకులయ్య, సురేష్, రాయచూర్ మహిళా సంఘం నాయకురాలు బసమ్మ, మక్బూల్ బాషా పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని రబ్బాని కాంప్లెక్స్ నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జాతీయ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు కురుమూర్తి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతకుంట కురుమూర్తి మాట్లాడుతూ సావిత్రి పూలే వర్ధంతినిరాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం నాయకులు సిడి ఆంజనేయులు, వడ్డే రాముడు, ఆర్ఎంపి శ్రీనివాసులు, యుగంధర్ బాష, గోపాలకృష్ణుడు, బాబు స్వామి నాయుడు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలె అని ఆళ్ళగడ్డ నియోజకవర్గ ఏఐటియూసి అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కన్వీనర్ చంద్రకళ పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని 17వ అంగన్వాడీ కేంద్రంలో సావిత్రి బాయి పూలె వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త చంద్రకళ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహిళల కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేయాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రతి పిల్లవానికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి చేయాలని ఎంపీడీవో శివరామయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈనెల 14న ఆల్బెండజోల్ జాతీయ డీవామింగ్ డే సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శివరామయ్య మాట్లాడుతూ1-9 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు ఈనెల 14న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలుకూరు వైద్యాధికారి డాక్టర్.శ్రీలక్ష్మి, ఎంఈఓ స్వరూప, సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ ,ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని డాక్టర్ ప్రసాద్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలపై అవగాహన కల్పించారు. ఈవో పీఆర్డీ భాగ్యలక్ష్మి, రుద్రవరం, ఆలమూరు సూపర్వైజర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **అవుకు:** ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని మండల స్థాయి అధికారులు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఎంపీడీవో అజామ్ ఖాన్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఉప్పలపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వినోద్ కుమార్, యమునా ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జి జమున మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్ రావు, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. **సిరివెళ్ల:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపిడిఓ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కాలేజీ ప్రిన్సిపల్‌కు వైద్యాధికారులతో కలిపి నులిపురుగుల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ విజయకుమార్

మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన దేశవ్యాప్తంగా నులిపురుగుల నివారణ దినోత్సవం జరుగుతుందని తెలిపారు. సంవత్సరంలో రెండుసార్లు డీ వార్మింగ్ డే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి, ఈఓఆర్‌డి సాల్మన్ రాజు, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** 14 తేదీన జరుగునులి పురుగు దినోత్సవంలో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, ఆత్మకూరు నందు బైర్లూటి వైద్యాధికారి డా.పవన్ కుమార్ మండల విద్యాధికారి జానకి రామ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తేదీ నిర్వహిస్తున్న నులుపురుగుల నివారణ దినోత్సవంనకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సందర్భంగా ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఈ మాత్రలను వేయించాలని జానకి రామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బైర్లూటి వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్, మండల విద్యాధికారి జానకి రామ్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఈ నెల 14 నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి ఇమ్రాన్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంఈఓ అనురాధ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశంను ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో వైద్యాధికారి ఇమ్రాన్ మాట్లాడారు. ఈ మాత్రలను మింగి అస్వస్థకు గురైతే వెంటనే తమ దృష్టికి తీసుక రావాలన్నారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మాత్రలను అందజేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్‌లు రామచంద్రుడు, ప్రమీలమ్మ,జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొటయ్య, విజయలక్ష్మి,వైద్య సిబ్బంది మనోహర్, రాజేష్, ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను తప్పకుండా వేయించుకోవాలని మండల పశు వైద్య అధికారిని డాక్టర్ భారతి దేవి తెలిపారు. శుక్రవారం అవుకు పట్టణంలోని రైతుల ఇండ్లలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయడం జరిగిందని తెలిపారు. గాలుకుంటూ వ్యాధి వలన పశువుల నోట్లలో గాలి గిట్టలలో పుండ్లు పుడతాయని, ఆహారాన్ని సరిగ్గా తీసుకోవటం, శ్వాస కోస సరిగా ఉండకపోవడం జరుగుతుందని తెలిపారు. అందువలన రైతులు తమ పశువులైన బర్రెలు, దూడలు, ఎద్దులకు టీకాలను తప్పకుండా వేయించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రాజేష్, రవి, హుస్సేన్,రైతులు తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని వెంగళ్రెడ్డిపేట గ్రామంలో శుక్రవారం పశువైద్యాధికారి డాక్టర్ గౌసియ బేగం పశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంట్ల వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు పల్లె సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ సిబ్బందికి సహకరించాలని కోరారు.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

ప్రజాశక్తి - ఆత్మకూరు

పట్టణంలోని నందికుంట దారిలో ఆంజనేయులు ఇటుకల బట్టి వద్ద కార్మికులకు క్షయ, కుష్టు వ్యాధులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆత్మకూరు టీబీ యూనిట్ సూపర్వైజర్ చెరుకు రవికుమార్ మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు కార్మికులకు వివరించారు. 15 రోజులు మించి దగ్గు,జ్వరము,ఆకలి మందగించడం, బరువు తగ్గుతున్న క్షయవ్యాధిగా అనుమానించి గళ్ళ, ఛాతి ఎక్స్-రే పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. డి.పి.యం.ఓ నారాయణరావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు వివరించారు. ఈ కార్యక్రమంలో యజమాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి ఆత్మకూరు

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి నందు గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డా.గోపాల్, డా.పవన్ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు ప్రతినెల తప్పనిసరిగా వైద్యాధికారిచే పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. రక్త హీనత ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ ఎక్కించారు. నలుగురిని ఆసుపత్రికి రెఫర్ చేశారు. వైద్యాధికారులు డా.గోపాల్, డా.పవన్ కుమార్‌ల ఆధ్వర్యంలో పౌష్ఠికాహార స్టాల్‌ను అంగన్ వాడి కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డా.సి గోపాల్, డా. జి.పవన్ కుమార్, స్టాఫ్ నర్స్‌లు, హెల్త్ క్లీనిక్‌ల సిహెచ్ఓలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లేకేజి పనులను వెంటనే చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

కానాల గ్రామ రక్షిత మంచి నీటి పైప్ లైన్ లేకేజి పనులను వెంటనే చేపట్టాలని సీపీఎం మండల నాయకులు ముళ్ళ యూసుబ్, షేక్ హుస్సేన్ వలి డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ కానాల గ్రామంలోని పాండురంగపురం పోయే రస్తాలో పైప్ లైన్ లీకేజ్ వల్ల నీరు పోవడం జరుగుతుంది. ఈ లీకేజీ నీరు మురికిగా అవే నీళ్ల ట్యాంకీలో ఎక్కించి విడచడం జరుగుతుందన్నారు. ఆ నీరు తాగడం వలన గ్రామ ప్రజలు విష జ్వరాలు,మలేరియా వంటివి వచ్చి గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వ జవహర్ రెడ్డి ఆదేశించారు.శుక్రవారం అమరావతిలో నుండి సిఎస్ జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యంఙా వైరస్, వడదెబ్బ తీవ్రతపై అన్ని జిల్లాలలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా రక్తహీనత కలిగిన చిన్నారులు , మహిళలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు సంపూర్ణ పోషణ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, స్పందన అర్జీల పరిష్కారం, గడపగడపకు మన ప్రభుత్వం నిధులను పక్కాగా ఖర్చు చేయాలని ఆదేశించారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

ప్రజాశక్తి- కర్నూల్ కార్పొరేషన్

ఎన్నికల నియమావళిని పాటించని వారిపై చర్యలు తప్పవని ఎ.భార్గవ్ తేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి కౌన్సిల్ యాక్ట్, 2005 చట్టం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా కర్నూలు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు పోలింగ్ జరిగే 48 గంటల ముందు కాలంలో బహిరంగ సమావేశాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లకు ఓటర్లను చేరవేయడం, రవాణా సౌకర్యాలు, ఊరేగింపు కార్యక్రమాలు నిషేధించామన్నారు. మద్యం సరఫరా , ఎలాంటి సామగ్రిని , డబ్బు పంపిణీ కాని చేయకూడదన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఏ విధమైన ఆటంకం కలిగించకుండా, ఓటర్లు సంపూర్ణ స్వేచ్ఛత ఓటు హక్కు వినియోగించు కునేలా చూసేందుకు పోలింగ్ విధుల్లో ఉన్న అధికారులకు సహకరించాలని కోరారు. పైన విషయాలను ఉల్లఘించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చ రించారు.

ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకోండి: తహసీల్దార్

ప్రజాశక్తి-సి బెళగల్ : ఈ నెల 13 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శివశంకర్ నాయక్ పట్టభద్రులకు ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం సి.బెళగల్ హైస్కూల్ లోని ఎన్నికల బూతులను ఆయన పరిశీలించి ఓటర్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. పట్టభద్రులు 960 మంది ఓటర్లు ఉండగా 301 గల బూతులో, టీచర్లు 16 మంది ఉండగా 212 బూతులో ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు.

సుంకులపర మేస్వరి దేవి విగ్రహ ధ్వజ స్తంభం ప్రతిష్ట

ప్రజాశక్తి - క్రిష్ణగిరి : క్రిష్ణగిరి మండలం మన్నెగుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించబడిన శ్రీ సుంకులా మేశ్వరి దేవి దేవాలయం ప్రతిష్ట, శ్రీ గణపతి నందీశ్వర కుమారస్వామి పార్వతి దేవి లింగమయ్య మరియు నూతనంగా నిర్మించబడి ఆలయంలో శ్రీశ్రీశ్రీ సుంకుల పరమేశ్వరి దేవి ఆలయం శిఖర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా వైభవంగా భక్తులు కలిసి ధ్వజస్తంభం ఘనంగా భక్తులతో తరలివచ్చి పీఠాధిపతులు బ్రాహ్మణులు గ్రామ భక్తులు పురోహితులు ప్రధాన దేవతల అవహములు భద్రవహం ఆరాధనలు మూలమంత్రులు సెలవులు మంత్రాభిషేకాలు మంగళహారతులు విగ్రహాలకు జన దినవాసులు అగ్ని ప్రతిష్ట దీక్ష మంగళహారతులు గ్రామ ఉత్సవంలో జరిగాయి. రాష్ట్రస్థాయి. భజన పోటీలు గ్రాంలో జరుగనున్నాయి. విశ్వేశ్వరయ్య శర్మ ధర్మాపతి శేషమ్మ, పురోహితులు, ధర్మకర్తలు ఘనంగా వైభవంగా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

నిర్బంధ విద్యాహక్కు చట్టం పక్కాగా అమలు : కలెక్టర్

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం -2009 అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం -2009 ప్రకారం 25శాతం సీట్లు ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు విద్యా సంవత్సరం 2023- 24 లో 1 వ తరగతి అడ్మిషన్ కొరకు సంబంధిత అధికారులు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఒకటవ తరగతి ప్రవేశానికి అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెల్ల రేషన్ (బిపిఎల్) కార్డు కలిగిన ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీ సామాజిక వర్గాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఓసి వర్గాలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షల లోపు అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారి వార్షిక ఆదాయం రూ.1.44లక్షల లోపు ఉన్నట్లయితే వారి పిల్లలను కూడా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చేర్చవచ్చన్నారు.. పాఠశాలలో యాజమాన్యం వారు వీరికి 25 శాతం సీట్లు కేటాయిస్తుందన్నారు. విద్యార్థులు మార్చి 18 నుంచి ఏప్రిల్ 7వ తేది వరకు వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 14417ను సంప్రదించాలన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, విద్యా కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జిఒలు గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ లో చిన్నారులకు సంపూర్ణ పోషణ అందించేలా చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. చిన్నారులకు సంబంధించి ఆధార్ సీడింగ్ చేయాలని అవసరమైతే స్పెషల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ..సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పల కొండ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించాలి

ప్రజాశక్తి- తుగ్గలి

ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని మండల పరిషత్ వైస్ ఎంపిపి ఎర్ర నాగప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆదెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపిపి ఎర్ర నాగప్ప మాట్లాడుతూ మాట్లాడుతూ తమ గ్రామంలో ఆర్‌డిటి సంస్థ గహాలను నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో పక్కా గహాలకు నోచుకోవడం లేదన్నారు. స్పందించిన తహశీల్దార్ రవి మాట్లాడుతూ సర్టిఫికెట్ కావాలంటే ప్రభుత్వ భూమి ఉండాలని, ప్రైవేట్ అయితే రిజిస్టర్ చేసుకుని పట్టా పొందవచ్చునన్నారు. కేవలం ప్రభుత్వం భూములకు మాత్రమే పోజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ఆస్కారం ఉందన్నారు. జెడ్పిటిసి పులికొండ నాయక్ మాట్లాడుతూ చాలా గ్రామాల్లో బోర్ల నుండి నీరు అధికంగా ఉన్నప్పటికీ కరెంటు లేకపోవడం వల్ల నీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు విద్యుత్ కనెక్షన్ ఇస్తే నీటి సమస్య ఉండదన్నారు. తహశీల్దార్ రవి,ఎంపిడిఒ మహబూబ్ బాషా, ఇఒఆర్‌డి వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, వైస్ ఎంపిపి మల్లికార్జున రెడ్డి, ఎర్ర నాగప్ప, ఏ ఈ లు వెంకటేశ్వర్లు, విజయకుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు విజయాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో విస్తృతంగా ప్రచారం చేసిన సిఐటియు ఆటో యూనియన్, పిడిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి అయిన పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కర్నూలు నగరంలోని ఆర్‌టిఒ ఆఫీస్, ప్రైవేట్ ఆఫీసులో విధులు నిర్వహించే ఉద్యోగస్తులను ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి.కె ప్రభాకర్ నాయకత్వంలో ఓటర్లను కలిసి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఆటో యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్. హుస్సేన్ వలి, నగర నాయకులు మల్లీ పాల్గొన్నారు.

పోతుల నాగరాజు తరుపున గూడూరులో సిఐటియు ప్రచారం

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

తుగ్గలి : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డిని గెలిపించాలని కోరుతూ తుగ్గలి, మారెళ్ల, రాంపల్లి, రాంకొండ గ్రామాలలో సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు రంగస్వామి, ప్రతాపు, రైతు సంఘం నాయకుల శ్రీనివాసులు శుక్రవారం కరపత్రాలను అందించేశారు.

పోతుల నాగరాజును గెలిపించండి సిఐటియు

గూడూరు: స్థానిక గూడూరు నగర పంచాయతీలో ఉన్న ప్రైవేట్ స్కూల్ శ్రీ రాఘవేంద్ర స్కూల్ జ్యోతి స్కూల్ భారతీయ విద్యా మందిర్ స్కూల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న టీచర్లను ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ముమ్మరంగా ప్రచార కార్యక్రమం చేపట్టారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె. మోహన్, హమాలి యూనియన్ నాయకులు రాజశేఖర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేకరి ప్రభాకర్, కార్మికులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కషి చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ అన్నారు. శుక్రవారం బిసి భవన్‌లో సావిత్రి బాయిపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, న్యూడెమోక్రసీ నాయకులు ఆర్లప్ప మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాద హిందుత్వా ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేష్, వీరేష్, సాయి, రాము పాల్గొన్నారు.

రవీంద్రలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగర శివారులోని రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ కెఇ శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓమేగా క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధి పట్ల భయపడాల్సిన అవసరం లేదన్నారు. ముందస్తుగా గుర్తిస్తే మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జె.ఉషాశ్రీ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హై రిస్క్ గర్భవతులు ఆసుపత్రిలోనే ప్రసవాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సచివాలయ పరిధిలోని హైరిస్క్ గర్భవతులు ఆసుపత్రిలోనే ప్రసవించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని చల్లా కాంపౌండ్ వీధి , ధర్మపేట వీధిలోని 121వ , 122వ వార్డు సచివాలయలను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని హై రిస్క్ గర్భవతులు ఆసుపత్రిలోనే ప్రసవించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలోని హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్‌మెంట్ రిజిస్టర్, తదితర రికార్డులను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి -వెల్దుర్తి

మండలం లోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని ఎంపిడి శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది , వాలంటీర్ల హాజరయ్యారు. గ్రామ సచివాలయం రికార్డులను పరిశీలించారు . పథకాలకు సంబంధించి సర్వే ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, వంద శాతం బయో మెట్రిక్ నమోదు చేయాలని వాలంటీర్లకు తెలిపారు. . మధ్యాహ్నం 3 నుండి 5 వరకు స్పందన కార్యక్రమం కచ్చితంగా నిర్వహించాలని సచివాలయ సిబ్బంది ని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహించరాదని హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

ప్రజాశక్తిగీవెల్దుర్తి

నేడు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు లైన్ల మరమ్మతు పనుల్లో భాగంగా అల్లు గుండు ఫీడర్ పరిధిలోని అల్లు గుండు, బొమ్మిరెడ్డిపల్లి ,మల్లేపల్లి, నార్లపురం , వెల్దుర్తి టౌన్ ఫీడర్ పరిధిలోని చెరుకులపాడు రహదారి నుండి నార్లాపురం వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అల్లు గుండు ఫీడర్ రైతు వినియోగదారులకు 3 ఫేస్ వ్యవసాయ విద్యుత్తు ఉదయం 3 గంటల నుంచి 11 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఉండునని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాఘవేంద్ర శుక్రవారం ఒక ప్రకటన లో తెలియజేశారు.



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పి

గంజాయి అమ్మకాల ముఠా అరెస్టు

- 41 కేజీల 560 గ్రాముల గంజాయి స్వాధీనం

-నంద్యాల ఎస్పి వెల్లడి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రం, నంద్యాల రూరల్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు, రవాణా చేస్తున్న 18 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 41 కేజీల 560 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పికె. రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పి ఆర్.రమణ, నంద్యాల టౌన్ డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డిలతో కలిసి జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాటల్లో...

అనకాపల్లి నర్సీపట్నం నుండి గంజాయి ఆకు తెచ్చి అమ్ముతున్నట్లు సమాచారం వచ్చింది. ఉదయం 7 గంటలకు రైల్వే స్టేషన్ సమీపంలోని నాగుల కట్ట వద్ద ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుండి 20 కిలోల 560 గ్రాముల గంజాయి ఆకును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్‌కు చెందిన కొర్ర వెంకటరమణ ఆయన భార్య సరస్వతి, కొడుకు అంజీల సహకారంతో అనకాపల్లి జిల్లా, బేలుగోపాల పట్నం గ్రామానికి చెందిన సూరిబాబు వద్ద గంజాయి ఆకును కొనుగోలు చేశారు. రైల్లో నంద్యాలకు చేర్చి ఇక్కడ వరికుంట సీతమ్మ, షేక్ చాంద్‌బాష, చాకలి పెద్ద బాలుడులకు అమ్మారు. వారు ప్రజలకు ఎక్కువ రేటుకు అమ్ముతూ వ్యాపారం చేస్తున్నట్లు వెల్లడయింది. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్నవారిని, రవాణా చేసే 10 మందిని అరెస్టు చేశారు. వారి వద్దనుండి 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నం జిల్లా చింతలపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన రాజారావు, విజయవాడకు చెందిన పద్మ ఇద్దరు గంజాయి వ్యాపారం చేసే వారు. వారిద్దరు గంజాయిని బండాత్మకూరు మండలం ఏకోడూరుకు చెందిన షేక్ కైరున్ బి ఆమె కుమారుడు షేక్ హుస్సేన్ బాషలకు కిలో కూ.7500 అమ్మి వెళ్తుండే వారు. ఈ గంజాయిని షేక్ ఖైరూన్ భీ ఆమె కుమారుడు ఇద్దరు కలిసి రహస్యంగా ఉంచి కేజీ రూ.12,500 పాణ్యం కు చెందిన మల్లికార్జున నాయక్, నంద్యాల గుడిపాటి గడ్డకు చెందిన గంజి శివ, నూనెపల్లి కి చెందిన చాకలి నరసింహులు, ఆత్మకూరు కు చెందిన ఎస్తేర మ్మలకు అమ్మేవారు. వెలుగోడుకు చెందిన షేక్. అబ్దుల్ షకూర్, పాణ్యంకు చెందిన షేక్.వలీబాషా, కొత్తపల్లికి చెందిన శివ బాలసుబ్రమణ్యం, నంద్యాల బొమ్మల సత్రంకు చెందిన నాగమల్లేశ్వర్ రెడ్డి,ఈర్నపాడు గ్రామానికి చెందిన కలసపాటి శ్రీనివాసులు బీజరాపు రాజు, నంద్యాల వైఎస్ఆర్ నగర్ కు చెందిన కుమ్మరి యుగంధర్‌లు గంజాయి తాగే వారు. వారు కూడా గంజాయి కొనుగోలు కోసం ఖైరూన్ భీ, హుస్సేన్ భాషల వద్దకు వచ్చికొనుగోలు చేసే వారు. ఈ వ్యక్తులందరు ఏకోడూరు లోని ఖైరూన్ భీ ఇంట్లో ఉన్నారని పోలీసులకు సమాచారం రాగా నంద్యాల రూరల్ సిఐ జి.రవీంద్ర, ఎస్ఐ బాబు, ఎఎస్ఐ అక్బర్ హుస్సేన్, పోలీసులు వెంకటేశ్వర్లు శివానం దం మాబూ వలి, గంగారావు, సుభాన్, శివలింగం, మండల తహశీల్దార్ ఉమారాణి, విఆర్ఒల సమక్షంలో షేక్ ఖైరూన్ భీ ఇంటి వద్ద ఉన్న 21 కేజీలగంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు అరెస్టు కోర్టులో హాజరు పరిచారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు : ఎస్పి

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు. కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దు. ఒకసారి గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు అయితే వాటి నుండి బయటపడడం చాలా కష్టం. యువత వాటి జోలికిపోవద్దు. మత్తు పదార్థాలపై జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం.

జిల్లాలో గంజాయి, మత్తు పదా ర్థాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. అందులో భాగంగా నే బండి ఆత్మకూరు మండల పరిధిలో 21 కేజీలు, నంద్యాల మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా 20 కేజీల 560 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని 18 మందిని అరెస్టు చేశాం.

వడ దెబ్బ, వైరల్ ఫీవర్స్‌పై అప్రమత్తం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా రాష్ట్రంలో వడ దెబ్బ, వైరల్ ఫీవర్స్, తదితర సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయం నుంచి ఆరోగ్యం, శిశు సంక్షేమం, ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజీ తదితర ప్రభుత్వ పథకాల అభివృద్ధి లక్ష్యాలు, గ్రామ వార్డు సచివాలయాలు, స్పందన అర్జీల పరిష్కారం, గడపగడపకు మన ప్రభుత్వం తదితర అంశాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ఫ్లూయంజా వైరస్, వడదెబ్బ తీవ్రతపై కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన సూచనల మేరకు అన్ని జిల్లాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్షణం వారం రోజులపాటు ఫీవర్ సర్వే నిర్వహించాలని సిఎస్ సూచించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజల్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాలోని డీఎంహెచ్ వోలకు కలెక్టర్లు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలలన్నారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉన్న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయంలో ప్రజలు బయట తిరగకుండా హెచ్చరికలు జారీ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు సూచించారు. మార్చి 15వ తేదీ నుంచి ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. అదేరోజు ఒక విలేజ్ క్లినిక్ వద్ద ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పైలట్ ప్రాజెక్టులో ఇప్పటివరకూ 45,90,086 మందికి ఆరోగ్య సేవలు ప్రభుత్వం అందించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి సర్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 1,149 పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయిలో వైద్యుల నియమాకాలను పూర్తిచేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యనభ్యసించే రక్తహీనత గల విద్యార్థులు జగనన్న గోరుముద్ద పథకం వినియోగించుకునేలా చర్యలు తీసుకునేలా ప్రధానో పాధ్యాయులు, ఎంఈఓలకు ఆదేశాలు జారీ చేయాలని డీఈవో ను కలెక్టర్ ఆదేశించారు. డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, డీఈఓ అనురాధ, శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్

నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు తీర్చలేని

వైసిపికి ఓటు అడిగే హక్కు లేదు

- పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజా సంఘాలు విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బేతంచర్ల

నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేని, ఉద్యోగ, ఉపాధ్యాయుల, కార్మిక, ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి పట్టభద్రుల, ఉపాధ్యా యుల ఓటు అడిగే హక్కు లేదు అని సిఐటియు జిల్లా నాయకులు వై.ఎల్లయ్య,వైబి. వెంకటేశ్వర్లు, బి.రామాంజనేయులు, వ్యకాసం జిల్లా నాయకులు అర్.ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఉదయ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని హనుమాన్ నగర్, సంజీవ నగర్,శ్రీనగర్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ దుర్గా పేటలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేని ప్రభుత్వానికి పట్టభద్రుల ఓటర్ల ఓట్లను అడిగే అర్హత లేదన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఓడిన గెలిచిన నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఉద్యోగుల సమస్యల కోసం, కార్మిక, కర్షకుల సమస్యల కోసం నిరంతరం ప్రశ్నించే పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా బరిలో ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ డాక్టర్ పోతుల నాగరాజులకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నరసింహా, రాజ బాబు, చిన్న వెంకటేశ్వర్లు వేణుగోపాల్ శేబారాణి బాలరాజు నాగరాజు, కావేట్టి ఓబులేష్,తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలి

నందికొట్కూరు : రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు కోరారు. శుక్రవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఫకీర్ సాబ్, బార్ అసోసి యేషన్ నాయకులు శ్రీనివాసులు, భాస్కర్, తదితరులు కలిసి టౌన్‌లో విస్తృతంగా ప్రచారం చేశారు. నెలనెలా జీతాలు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బి నారాయణ, కార్యదర్శి జి ఈశ్వరయ్య, నాయకులు రాజశేఖర్ రెడ్డి, రోసి రెడ్డి , రామలింగేశ్వర రెడ్డి, లాయర్ బార్ అసోసియేషన్ నాయకులు వెంకట్ రాముడు, కొంగర వెంకటేశ్వర్లు, మూల వెంకటరమణ, ఎస్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** నిరుద్యోగ, ప్రజా సమస్యలపై మాట్లాడే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు చెన్నయ్య, సురేష్‌లు కోరారు. శుక్రవారం పాములపాడు మండలంలోని భాను ముక్కల గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరా జును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

వైసిపిని ఓడిస్తేనే ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కులకు రక్షణ : వ్యకాసం

వైసిపి అభ్యర్థులను ఓడించడం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గ, ప్రజాస్వామిక హక్కులని కాపాడుకోగలమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిపకీరు సాహెబ్, సిఐటియు మండల అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. నంది కొట్కూరు మండలంలోని బిజినవేముల గ్రామంలో పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిల కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం చేశారు. **శ్రీశైలం ప్రాజెక్:** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతులనాగరాజును, కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి గెలిపి ంచాలని సిఐటియు నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి.చిన్న మారెన్న, సిఐటియు మండల అధ్యక్షులు డి.నాగరాజు, జి.నాగ సైద య్య, సిఐటి యు మండల సహాయకార్యదర్శి యం. మల్లికార్జున, భవననిర్మాణ సంఘం ఏ.రాము సున్ని పెంట గ్రామంలో గడప గడపకు తిరుగుతు ఓటర్ల ను కోరారు. ఈ సందర్భంగా నాయకులు మట్లాడారు.

తరువాయి 6లో..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, చిత్రంలో ఎంపి, తదితరులు

ఎపికి గ్లోబల్ సమ్మిట్ ఇన్వెస్టర్స్ మీట్ పునాది

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర భవిష్యత్‌కు గ్లోబల్ సమ్మిట్ ఇన్వెస్టర్స్ మీట్ ఒక పునాది అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యం లో ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైసీపీ నాయకులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ఇన్వెస్టర్స్ మీట్ ద్వారా దిగ్గజ కంపెనీలు రూ.13లక్షల కోట్ల పెట్టుబడులను పెడుతూ 352 కంపెనీలు ఒప్పందం చేసుకోవడం, తద్వారా 6లక్షల మంది యువతకు ఉపాది అవకాశాలు లభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి ఒక విజన్ ఉన్న నాయకుడిగా, అనుభవం కలిగిన పారి శ్రామిక వేత్తగా రాష్ట్ర భవిషత్తును మార్చేందుకు చేస్తున్న విప్లవాత్మక నిర్ణయాలను అందరు స్వాగతిస్తున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ రూపుదిద్దుకు ంటుందని, మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గోస్పడు ఎంపిపి సైమన్ ఆర్థర్, వైసీపీ నాయ కులు ఆనీల్, అమృతరాజ్, జాకీర్ హుసేన్, రమణ,ఎద్దు రవి, తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈనెల 13వ తేదీ జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లా కేంద్రానికి వచ్చిన బ్యాలెట్ బాక్స్‌లు, జంబో బ్యాలెట్ బాక్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పరిశీలించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బ్యాలెట్ బాక్స్ లను ఆయన పరిశీలించారు. బ్యాలెట్ బాక్స్‌లు, జంబో బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్, క్లోజ్ చేయడం, స్టిక్కరింగ్, డివిజన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌ల రవాణ తదితర అంశాలపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ఫామ్స్, కవర్లు తదితర 87 రకాల పోలింగ్ సామాగ్రిని కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాలెట్ బాక్స్ లు ఓపెన్, క్లోజ్ చేయడంపై పోలింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో జంబో బాక్సులు రవాణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సిపిఓ వేణుగోపాల్, డిఎల్డివో జనార్ధన్, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, తదితరులు కలెక్టర్‌కు సంబంధిత అంశాలపై వివరించారు.

జంబో బ్యాలెట్ బాక్స్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, తదితరులు

పోలీస్ సిబ్బంది నుండి సమస్యలు వింటున్న ఎస్పీ

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

- జిల్లా ఎస్‌పి కె. రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్‌పి కె. రఘువీర్ రెడ్డి అన్నారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతా మని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దిశ డీస్పీ మారుతీరావు, డిపిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దీన్, డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నీటి యంత్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని ప్రయోగశాలలో ఉన్న పారిశుధ్య నీటి యంత్రాన్ని శుక్ర వారం నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బ్యాలెట్ బాక్స్‌ల పరిశీలన అనంతరం ప్రయోగశాలలో ఉన్న పరిశుద్ధ నీటి యంత్రాన్ని కలెక్టర్ పరిశీలించి సంబంధిత సిబ్బంది నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తితే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ కలెక్టర్‌కు నివేదించారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది ఆయా ప్రాంతాలకు చేరుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారన్నారు. ఆయా కార్యాలయాల్లో సిబ్బంది ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఎస్ ఈ కలెక్టర్ కు వివరించారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం : ఐద్వా

ప్రజాశక్తి - బేతంచర్ల

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఐద్వా మహిళా సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షురాలు టి నిర్మల, జిల్లా నాయకులు జి. షేభ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బేతంచెర్ల మండలంలో సిఐటియు కార్యాల యం నందు మహిళా సంఘం నాయకురాలు ఎస్.హైమావతి అధ్యక్షతన శుక్రవారం బేతంచర్ల మండల మహిళా సంఘం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన మహిళలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించడం లేదన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతాన్ని రిజర్వేషన్ కల్పించడంలో నిరంకుశంగా వ్యవహరించుతున్నారని వారన్నారు. మహిళల పురోభివద్ధి జరగాలంటే మహిళలను అణిచివేత దోపిడీల నుండి విముక్తులను చేయాలంటే వారిని నాడు నాలుగు గోడలకు పరిమితం చేయడం వలన సాధ్యం కాదు తమలా పనిచేసే వారితో కలిసి అవకాశం కల్పించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని వారన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, వివక్ష వంటి వాటిపై మహిళలు చైతన్యమై సంఘటితం కావాలన్నారు. అంతేకాకుండా స్కీం వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, మహిళా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గుల్జార్బి నాగలక్ష్మి, నాగేంద్రమ్మ, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, రాధాదేవి, లక్ష్మీదేవి, రాధమ్మ, పుష్పావతి, పద్మావతి, రేణుక, రమాదేవి, ఆదిలక్ష్మి, కళావతి, శివలక్ష్మి, మహబూబ్బి, హుస్సేన్ బి, సంతోషా, మౌనిక, నిర్మల, సరస్వతి, అనూష, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు

పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పల్లా నాగేశ్వరరావు

ప్రజాశక్తి - బనగానపల్లె

పశ్చిమ రాయలసీమ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టబద్రుల అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పల్లా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,, ప్రభుత్వ జూనియర్ కళాశాల ,రవి కిరణ్ పబ్లిక్ స్కూల్, ఎస్వీ చైతన్య, విశ్వ భారతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ,బాలుర ఉన్నత పాఠశాల ,మోడల్ స్కూల్ ,మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం శాసనమండలి ప్రజావాణిని వినిపిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజా సమస్యలపై, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై కార్మికులు కర్షకుల సమస్యలపై పోరాటం చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, నాయకులు సంజీవులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, కాలింగిరి రాముడు, ఇమాంస తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించండి

మాజీ మంత్రి భూమా అఖిలప్రియను కలిసిన సిపిఐ రాష్ట్ర నాయకులు

ఆళ్లగడ్డ : రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత, పట్టబద్రుల అభ్యర్థి పోతుల నాగరాజుకు రెండో ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని సిపిఐ నాయకులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియను కలిశారు. శుక్రవారం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, తాలూకా కార్యదర్శి భాస్కర్ తదితరులు శుక్రవారం భూమా అఖిలప్రియ స్వగృహానికి చేరుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కత్తి నరసింహారెడ్డిని ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉన్నదని తాను పూర్తిగా సహకరిస్తానని, కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయిస్తామని సిపిఐ రాష్ట్ర నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే పట్టబద్రుల నియో జకవర్గంలో రెండో ప్రాధాన్యత ఓటును పోతుల నాగరాజుకు వేయిస్తామని తెలిపారు.

అఖిలప్రియ ను కలిసి మద్దతు కోరిన సిపిఐ రాష్ట్ర నాయకులు

24 న ఈఈ మెరిట్ టెస్ట్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎడ్యుకేషనల్ ఎఫిఫనీ సంస్థ ఆధ్వర్యంలో, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న ఆన్లైన్ ఈఈ మెరిట్ టెస్ట్-2023 ప్రిలిమినరీ పరీక్ష ఈనెల 24వ తేదీ మంగళవారం జరగనుందని జిల్లా విద్యాశాఖాధికారి యం. అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఈ మెరిట్ టెస్ట్‌కు రిజిస్టర్ చేసుకున్న 7వ తరగతి, 10వ తరగతి విద్యార్థులు ఆన్లైన్‌లో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. 7వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు, 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ప్రిలిమ్స్ పరీక్ష నందు 50 శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు ఈ నెల 31న జరిగే మెయిన్స్ పరీక్షకు అర్హత పొందుతారని తెలియజేశారు. మెయిన్స్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు రాష్ట్ర స్థాయి. జిల్లా స్థాయిలలో 9లక్షల రూపాయల నగదు బహుమతులు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఈ ఈ మెరిట్ టెస్ట్ 2023 కు రిజిస్టర్ కాబడిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈఈ మెరిట్ టెస్ట్ 2023కు సంబధించిన మరింత సమాచారం కొరకు 957313996 లేదా 9666747996 నంబర్‌లను సంప్రదించాలని ఆమె సూచించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలి

- ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

గత రెండు రోజుల క్రితం నంద్యాల జిల్లా అహోబిలం ఆళ్లగడ్డ రహదారిలోని నరసాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవదాసులు కోరారు. శుక్రవారం నంద్యాల జిల్లా డ్వామా పీడీ రామచంద్రారెడ్డి సార్ కార్యాలయంలో ఆయనకు మృతి చెందిన మోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డ్వామా పిడి రామచంద్రారెడ్డికి వినతి పత్రం అందజేసిన.. ఫీల్డ్ అసిస్టెంట్ సంఘము యూనియన్ నాయకులు

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గడివేముల

విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులంతా ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నిరంజన్ అన్నారు. స్థానిక గడివేముల మండలంలోని మోడల్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు విద్యానందని ద్రాక్ష పండులా చేస్తుందని అన్నారు. ధనిక వర్గాల కోసమే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చారని అన్నారు. వెంటనే విద్యార్థులంతా ఏకమై నూతన విద్యా విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం 3,4,5 తరగతి హైస్కూల్ విలీనం ద్వారా ఎంపీపీ స్కూల్ చాలా చోట్ల మూసివేయడం దారుణం అన్నారు. పాఠశాలల విలీనం ఆపాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ పరీక్ష ఒకేరోజు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ గడివేముల మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎస్ ప్రవీణ్ కుమార్, అధ్యక్షుడుగా ఎం. వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర, రవి, సహాయ కార్యదర్శులుగా రమేష్, ప్రవీణ్, రాజు, 10 మంది కమిటి సభ్యులుగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందికొట్కూరు నియోజకవర్గం కార్యదర్శి దక్క కుమార్, నంద్యాల టౌన్ కార్యదర్శి కిరణ్ కుమార్, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్టు విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

కబడ్డీ విజేత సంత జూటూరు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

మండలంలోని సంత జుటూరు గ్రామంలో మౌలాలి స్వామి సరిగెత్తు ఉరుసు సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో సంత జూటూరుజట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని ఫిజికల్ డైరెక్టర్ శివ లింగమయ్య తెలిపారు. మొదటి బహుమతి పొందిన సంత జూటూరు జట్టుకు రూ 15000, రెండవ బహుమతి పొందిన బండి ఆత్మకూరు జట్టుకు రూ.10000, మూడో బహుమతి పొందిన గీతామాధురి జట్టుకు రూ.8000, నాలుగో బహుమతి పొందిన కాకనూర్ జట్టుకు రూ.5000 లను సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ కే శివశంకర్, వైసిపి నాయకులు భూమా రఘునాథరెడ్డి, బహుమతి ప్రదాతలు అజారుద్దీన్, రియాజ్, ముతుజావలి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మంచి వాతావరణంలో కబడ్డీ పోటీలు జరగడం ఆనందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సరిగెత్తు నిర్వహణ అధ్యక్షుడు బారెడ్డి బాలిశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండల కేంద్రంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి పి సుభాన్ శుక్రవారం తనిఖీ చేశారు. అదేవిధంగా బీరవోలు గ్రామం ఎంపీపీ పాఠశాలలోని రాగి పిండి, బెల్లం పొడి ప్యాకెట్లను పరిశీలించారు. వాటి నాణ్యత తయారుచేసిన తేదీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు రాస్తున్న పరీక్షను పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తున్నారో గమనించారు. సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున రాగి జావా కంపెనీ చేయడం లేదన్నారు. ఈనెల 21 నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు రాగి జావా ఇవ్వాలని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అప్పటినుంచి పాఠశాలలో విద్యార్థులకు రాగి జావా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

విద్యార్థులనిద్దేశించి మాట్లాడుతున్న డైరెక్టర్ షేక్షావలి రెడ్డి

గురు రాజలో ఘనంగా ఫుడ్ డే

ప్రజాశక్తి - నంద్యాల

పట్టణంలోని గరురురాజ పాఠశాలలో ఫుడు డే వేడుకలను నిర్వహించారు. స్కూల్ అంతర్భాగంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు బాల్య దశ నుంచి పౌష్టిక ఆహారం గురించి కిండర్ గార్డెన్ చిన్నారులకు యాక్టివిటీ బేస్ విధానంలో ఫుడ్ డే వేడుకలను నిర్వహించినట్లుగా డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. విద్యార్థులకు వివిధ రకాలైన ఆహార పదార్థాలను, కూరగాయలను, పండ్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆకట్టుకునే రీతిలో చక్కని కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులోప్రతిభ చూపిన చిన్నారులను డైరెక్టర్ ప్రశంసించారు. నేటి తరం విద్యార్థులు ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలో స్కిట్స్ రూపంలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కిండర్ గార్డెన్ చిన్నారులు ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

చిన్న కంబలూరులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో 30 కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏఈ రాఘవేంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లు కేబుల్ కిందకు వేలాడుతూ ఉండడంతో వాటిని సరిచేసేందుకు మధ్యలో విద్యుత్ శాఖ తరపున స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చేయడం జరిగిందని ఏఈ తెలిపారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఏఈ రాఘవేంద్రారెడ్డి

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న సెక్టోరియల్ అధికారి మురళి

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆళ్లగడ్డ సెక్టోరియల్ అధికారి మురళి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, నీటి సౌకర్యాలను పరిశీలించారు. చాగలమర్రి మండల వ్యాప్తంగా 1491 మంది. పట్టభద్రులు, 115 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు. 2కేంద్రాలు పట్టభద్రుల కోసం, ఒక పోలింగ్ కేంద్రం ఉపాధ్యాయుల కోసం పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. ఆయన వెంట తహసీల్దారు. విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, మండల సర్వేయర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లి : మండల కేంద్రమైన కొత్తపల్లి, ముసలమడుగు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎంపీడీవో మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కావలసిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల వద్ద ఉండాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఆర్ ఐ వీఆర్వోలు పలువురు సిబ్బంది ఉన్నారు.

మహానందిలో బహిరంగ వేలం

- దేవస్థానానికి రూ.కోటి 45 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - మహానంది

ప్రముఖ శైవ క్షేత్రం మహానంది పుణ్యక్షేత్రంలో వివిధ రకాల బహిరంగ వేలాలు శుక్రవారం నాడు క్షేత్ర పరిధిలోని పోచ బ్రహ్మానంద రెడ్డి వసతి భవనంలో ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టెండర్లలో భాగంగా ఒక సంవత్సరం కాల పరిమితికి కొబ్బరికాయలు, పూలు, అభిషేక పూజా సామాగ్రి విక్రయించుకొను లైసెన్స్ హక్కులకు బహిరంగ వేలం ద్వారా భూమ హరినాథ్ బాబు మహానంది వాస్తవ్యులు రూ.44 లక్షలకు పాటపాడారు. నవగ్రహ మండపం వద్ద దీపారాధన సామాగ్రి విక్రయించు లైసెన్స్ హక్కులకు టి. హరీష్ మహానంది వాస్తవ్యులు టెండర్ ద్వారా 60,50,116 రూపాయలకు దక్కించుకున్నారు. సెల్ ఫోన్స్, లగేజి భద్రపరచు లైసెన్స్ హక్కులకు శ్రీమతి ఎం. ఉమాదేవి మహానంది వారు సీల్డ్ టెండర్ ద్వారా రూ.18,18000లకు దక్కించు కున్నారు. పచ్చి కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొని లైసెన్స్ హక్కులకు సీల్డ్ టెండర్ ద్వారా 22,52,199 రూపాయలకు రాజు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఈ టెండర్ల ద్వారా దేవస్థానానికి రూ.ఒక కోటి 45 లక్షల 19 వేల 315లు ఆదాయం వచ్చినట్లుగా తెలిపారు. అదేవిధంగా వాహన పూజలు జరిపించు లైసెన్స్ హక్కునకు సరైన పాట రానందున వాయిదా వేశామన్నారు. పీచు కొబ్బరికాయలు సరఫరా చేయుటకు సరైన ధరావత్తుధారు లేకపోవడం వల్ల వాయిదా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఏఈఓ మధు, ధర్మకర్త మండలి సభ్యులు, గ్రూప్ టెంపుల్స్ ఈఓ వేణుమాధవ్ రెడ్డి, టెండర్ దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఆగదు : ఎంఆర్పిఎస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించేంతవరకు తమ ఉద్యమం ఆగదని రాష్ట్ర మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ అన్నారు. మండలంలోని పడకండ్ల గ్రామం నుంచి పట్టణంలోని 4 రోడ్ల కూడలి వరకు మాదిగల సంగ్రామ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. బిజెపి చేస్తున్న నమ్మకద్రోహం పై ఈనెల 27న ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో 28న ఎంఎస్పి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వచ్చే నెల నాలుగున విజయవాడ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ మరియు ఉపకులాల ప్రజలు కలిసి రావాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాల్లో ఎంఎస్పి పార్టీ పోటీ చేయనుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్ పి జిల్లా కన్వీనర్ గుండాల ఈశ్వరయ్య, తాలూకా ఇన్చార్జి పెద్ద ఓబులేసు, నాయకులు కేపి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ప్రతినెల గౌరవ వేతనం ఒకటేసారి ఇవ్వాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆశాలకు ప్రతినెల గౌరవ వేతనం మొత్తం ఒకటేసారి ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, సులోచన, జానకిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రంలో వైద్య అధికారికి ఆశా కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్నామని, తమకు ఇచ్చిన అతి తక్కువ వేతనాలతో పెరిగిన ధరలకు అనుగుణంగా కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం చెల్లించే రూ.10 వేలలో నెలకు రూ.3వేలు విధి నిర్వహణ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టీఏ, డిఏ చెల్లించడం లేదని, ఆశాలకు పని భారం ఎక్కువైందన్నారు. సమయం, సెలవులు లేక ఆశా కార్యకర్తలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. చనిపోయిన ఆశాలకు ఎక్స్ గ్రేసియా చెల్లించడం లేదన్నారు. ఆశాలతో వ్యాక్సిన్ బాక్సులు తెప్పించరాదన్నారు. ఎన్సిడి, సిడి సర్వేలు ఆశాలతో చేయించరాదన్నారు. 104 సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయాలని ఆశాలకు చెప్పకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సామ్మక్క, వరలక్ష్మి, రవణమ్మ, శారద, సత్యమ్మ, గౌరి, సుజాత, చెన్నమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య అధికారికి వినితిపత్రం ఇస్తున్నారు సిఐటియు నాయకులు

భూసార పరీక్షలు చేయించుకోవాలి

- కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ధనలక్ష్మి

ప్రజాశక్తి - బనగానపల్లె

రైతులు మూడు సంవత్సరాలకు ఒకసారి తమ పొలంలో భూసార పరీక్షలు చేయించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ధనలక్ష్మి, ఎన్.ఎఫ్.ఎల్. ఏరియా మేనేజర్ వంశీ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో నేషనల్ ఫర్టిలైజర్ లిమిటెడ్, కృషి విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ ఆవశ్యకతను, ఎరువుల సరఫరా పద్ధతులను, రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై అందిస్తున్న సబ్సిడీలపై అవగాహన కల్పించారు. మృత్తిక విభాగ శాస్త్రవేత్త రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతము నేలలు సేంద్రియ కర్బన శాతము 0.5 కంటే తక్కువగా ఉండి, నిస్సారంగా మారాయని వాటి పూర్వ స్థితి రావాలంటే తప్పకుండ సేంద్రియ ఎరువులయినటువంటి పేడ ఎరువులు, వానపాముల ఎరువులు, భూ సార పరీక్ష ఆదారిత ఎరువులు వాడినట్లయితే సేంద్రియ కర్బనాన్ని పెంచవచ్చని తెలిపారు. శాస్త్రవేత్త బాలరాజు మాట్లాడుతూ విచక్షణ రహిత ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల ఖర్చు పెరగడంతో పాటు, ఆహారం విషపురితమవుతుందని తెలిపారు. ఎన్ఎఫ్ఎల్ వారు కిట్లను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఎల్ మార్కెటింగ్ ఆఫీసర్ వేణు కుమార్, ఎస్హెచ్ఈ అండ్ సిఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, కెవికె శాస్త్రవేత్తలు కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవి గౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త ధనలక్ష్మి.ఎన్.ఎఫ్.ఎల్. ఏరియా మేనేజర్ వంశీ కృష్ణ

ఉపాధ్యాయులపై అధికారుల వేధింపులు ఆపాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల

ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనీయకుండా అనేక బోధనేతర పనులను పురమాయించి అధికారులు ఒత్తిడికి గురిచేయడం మానుకో వాలని యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి. ప్రసాద్, జె. సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ విజిట్ల పేరుతో అధికారులు స్కూల్లను సందర్శించి, వేధించడమే పనిగా వెతికి వెతికి లోపాలను చూడడం, షోకాజ్ నోటీసులు ఇవ్వడం, సస్పెండ్ చేస్తామని బెదిరించడం దారుణం అన్నారు. ఉపాధ్యాయుల హాజరు, ఆన్లైన్లో వస్తువుల నమోదు, వంట తనిఖీతో బోధనపై దృష్టి పెట్టే అవకాశం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఒంటెత్తు ఆలోచనలకు స్వస్తి పలకాలని, నియంతృత్వంగా వ్యవహరిస్తే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాకీర్,రాం మోహన్,రామకృష్ణుడు,వెంకటే శ్వర రెడ్డి,గోపాలు,బాలస్వామి, రామకృష్ణారెడ్డి,హుస్సేన్, రమణ, భాస్కర్,ఖాసీం,శ్రావణ్,అర విండ్, మధు,వెంకటేశ్వర్లు, సలీం, నాగార్జున, రామ్ నాయక్, శేఖర్, సుభాన్, మౌలాలి,యాసిన్, బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు తీర్చలేని

వైసిపికి ఓటు అడిగే హక్కు లేదు

5వ పేజీ తరువాయి ..

రుద్రవరం: కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి కె భాస్కర్, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి అప్సర్ ఓటర్లను కోరారు. శుక్రవారం వారు రుద్రవరం మండలంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇసుక పల్లె కార్యదర్శులు జి మధు, లింగయ్య, నగమునూరు కార్యదర్శి బాల వర్ధిరాజు, అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి:** పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బొల్లు ప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. కొత్తపల్లి మండలంలోని శివపురం, చెంచు గూడెం, లింగాపురం,కొత్తపల్లిలో ప్రచారం నిర్వహించారు. **వెలుగోడు:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు గెలుపుకై వెలుగోడు పట్టణంలో సుద్ద బావి, రాజా వీధిలలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, వెలుగోడ సిఐటియు మండల అధ్యక్షులు వాదం నాగమోహన్ సిఐటియు నాయకులు వెంకటయ్య, కృష్ణ, బడేసా, కష్ణ, కిషోర్ లు డాక్టర్ పోతుల నాగరాజు గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా తిరిగిప్రచారం చేశారు. **బనగానపల్లె :** ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని బీసీ సంఘం జిల్లా నాయకులు పాండురంగ యాదవ్, సిఐటియు డివిజన్ కార్యదర్శి జేవీ సుబ్బయ్యలు పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం, నందివర్గం గ్రామాలలో ఇంటింటికి తిరిగి పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ సంఘం, యాదవ సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గం కన్వీనర్ మద్దయ్య యాదవ్, మండల అధ్యక్షులు గణ మద్దిలేటి యాదవ్, నాయకులు కొంగని పవన్ కుమార్ యాదవ్, పిల్లి నాగయ్య యాదవ్, లింగాల కుమారస్వామి యాదవ్, రాంప్ల య్య యాదవ్, శ్రీనివాసులు యాదవ్, బాలకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. **పాణ్యం :** మండల కేంద్రంలో సిఐటియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీడీవో, పంచాయతీరాజ్, గ్రామ, వార్డు సచివాలయాల, ఎంఈఓ కార్యాలయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం వెంకటాద్రి, చల్ల సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం నాగేశ్వర రావు, నాయకులు

కరపత్రాలను పంపిణీ చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

తాగు నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక విభాగం

- ఏఈ సుబ్రమణ్యం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో ఏర్పడే తాగు నీటి సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక ఫిర్యాదుల విభాగం (డ్రౌట్ సెల్) ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖ (ఆర్డబ్ల్యు యస్) ఏఈ సుబ్రమణ్యం శుక్రవారం తన కార్యాలయంలో తెలిపారు. ఆర్డబ్ల్యుయస్, ఏఈ సుబ్రమణ్యం మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలు తాగు నీటిసమస్యలతో ఇబ్బందులు పడకూడదని, తాగునీటి సమస్యల పరిష్కారానికై గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని ఆన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా తాగు నీటి ఏద్దడి ఏర్పడితే ఈ నంబర్కు 08514 244424 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చాలు మా సిబ్బంది వచ్చి సమస్యను పరిస్కారిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామీణనీటి సరఫరా పారిశుధ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

అతివేగంతో ప్రాణాలు పోగొట్టుకోవద్దు : సిఐ

ప్రజాశక్తి - బేతంచెర్ల

మాట్లాడుతున్న సిఐ ప్రియతం రెడ్డి

అతివేగంతో అర్ధాంతరంగా ప్రాణాలు పోగొట్టుకొని కుటుంబాలను అనాధాలుగా రోడ్డుపై పడవేయవద్దని సిఐ ప్రియతమ రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 2020 సంవత్సరం నుండి ప్రస్తుతం వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో 47 మంది మృతి చెందగా.. 33 మందికి తీవ్ర గాయాలు అయ్యాయని ఆయన తెలిపారు. దీంతో సంబంధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యాయన్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన మరియు నిర్ణీత వేగాన్ని మించి వాహనాలను నడిపిన భారీ మొత్తం మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. జరిమానా తోపాటు చట్టపరమైన శిక్షలు పడేలాగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బేతంచెర్ల నుండి డోన్ కి వెళ్లే రహదారిలో అధిక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని గుర్తించడం జరిగిందని, వాటిని నివారణకై పోలీస్ యంత్రాంగం భారీ గేట్లను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీటితోపాటు సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టి నిర్ణీత వేగాన్ని మించి వాహనాలను నడిపే వారిపై కేసులు నమోదు చేయడం తప్పనిసరిగా జరుగుతుందన్నారు. వాహనదారులు ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యత వహిస్తూ కుటుంబాలను కాపాడుకొని బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

వ్యవసాయ సలహా మండల్లో మాట్లాడుతున్న చైర్మన్ కృష్ణ మల్లారెడ్డి

రబీ సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- చైర్మన్ కృష్ణ మల్లారెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలో రబీ సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కృష్ణ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్బికె నందు జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని, మందు పేర్లు, సబ్సిడీ విత్తనాలు, జింకు జిలుగలు వచ్చిన ఎరువులు పంపిణీ చేయాలని కోరారు. గ్రూపులకు కాకుండా వ్యక్తిగతంగా పంపిణీ చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన విధివిధానాల ప్రకారము రైతులకు అందిస్తామని తెలిపారు. అనూష మాట్లాడుతూ ప్రభుత్వం కోళ్లు, పందులు, గొర్రెల పెంపకం దారులకు నేషనల్ లైవ్ స్టాక్ ద్వారా మందులు అందజేస్తామని, రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గాలికుంట్ల వ్యాధికి వ్యాక్సిలేషన్ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మల్లేశ్వర రెడ్డి

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్య విద్యార్థులకు కీలకమని మీ భవిష్యత్తుకు మార్గాలు చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించి అటు కళాశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ లో ప్రతి విద్యార్థి రాణించాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కెవిఎస్ఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న, భూమా శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ దేవికి కొబ్బరికాయల సమర్పణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. చైత్రమాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే మంగళవారం లేదా శుక్రవారం భ్రమరాంబ దేవికి కుంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఏప్రిల్ 11వ తేదీన ఈ కుంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అమ్మవారికి సాత్విక బలి నిర్వహించేందుకు గుమ్మడికాయలు కొబ్బరికాయలు నిమ్మకాయలు అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది. స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు కుంభ హారతి సమర్పించడం ఉత్సవంలో ప్రధాన ఘట్టం ఈ కుంభోత్సవాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి తర్వాత వచ్చే ప్రతి మంగళవారం శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగానే ఉదయం సంప్రదాయాన్ని అనుసరించి కొబ్బరికాయలు, పసుపు కుంకుమ అమ్మవారికి సమర్పించారు.